RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక
The Voice of Telangana
ఆదివారం । 3 । మే । 2026

వడదెబ్బపై అవగాహన శిబిరం

హుజూర్ నగర్ (తెలంగాణ వాణి)

లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హుజూర్నగర్-1 సబ్ సెంటర్ , గోవిందాపురంలో వడదెబ్బపై అవగాహన కార్యక్రమాన్ని డాక్టర్ చందన్ మరియు హెల్త్ అసిస్టెంట్ కవిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుతారి మరియు హమాలి కార్మికులకు వడదెబ్బపై అవగాహన కల్పించి వడదెబ్బ తగలకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు తెలియజేశారు. అలాగే వడదెబ్బ తగిలినప్పుడు తీసుకోవాల్సిన తక్షణ రక్షణ చర్యల గురించి వివరించారు. అదే విధంగా ఓరల్ రీహైడ్రేషన్ సొల్యూషన్ (ఓఆర్ ఎస్) ప్రాముఖ్యతను వివరించారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఉదయం 10 గంటల లోపే పనులు ముగించుకుని ఇంటికే పరిమితం అవ్వాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించి గొడుగు టోపీ లేదా టవల్ లాంటి సాంప్రదాయ దుస్తులను తప్పకుండా ఉపయోగించాలని వివరించారు. ఒకవేళ ఎవరైనా బడ దెబ్బకి గురైతే వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తీసుకువెళ్లి ద్రవపదార్థాలు తాగించాలని వెంటనే వైద్య సహాయం కోసం దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి తరలించాలని తెలిపారు.

10వ తరగతిలో టాప్ సాధించిన విద్యార్థులకు ఘన సత్కారం

రామచంద్రపురం/తెల్లాపూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి)

తెల్లాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మెరుగైన మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చిన విద్యార్థులను అభినందిస్తూ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు టి. భాస్కర్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, పట్టుదల వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో చదువులు కొనసాగించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి శంకర్, రాజేష్, నర్సింహులు, భూపాల్ రెడ్డి, మహేష్ పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాలు అందించారు. క్రమశిక్షణ, సమయపాలన, లక్ష్యసాధన వంటి విలువలను పాటిస్తే జీవితంలో మరింత విజయాలు సాధించవచ్చని వారు సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల విజయాన్ని హర్షించారు.

బీమాక్ కాలనీలో ఓటర్ సర్ కార్యక్రమం నిర్వహణ

రామచంద్రపురం/తెల్లాపూర్ (తెలంగాణ వాణి ప్రతినిధి)

ప్రజల ఓటర్ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, ఓటర్ల జాబితాను నవీకరించడం లక్ష్యంగా బీమాక్ కాలనీలో ఓటర్ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అధికారులు ఓటర్ల వివరాలను సేకరించి ఓటర్ల వివరాల్లో ఉన్న తప్పులను సరిచేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు ప్రజలకు ఓటర్ నమోదు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి ఒక్కరూ తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు చేయించుకోవాలని సూచించారు. అధికారులు మాట్లాడుతూ, ఓటర్ జాబితా సరైన విధంగా ఉండటం ద్వారా పారదర్శక ఎన్నికలు నిర్వహించడానికి ఇది కీలకమని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

రాజాపేటలో యువకుడి దారుణ హత్య

రాజాపేట మే: 2(తెలంగాణ వాని విలేకరి)

యాదాద్రి భువనగిరి జిల్లారాజపేట మండల కేంద్రంలోతాళ్లపల్లి మధు తండ్రి పేరు శ్రీశైలం, వయసు 25 సంవత్సరాలు, అతడు చేసే వృత్తి పెయింటర్ నివాసం రాజాపేట గ్రామం అనే అతను తన తల్లి తండ్రులతో మౌలాలి, హైదరాబాద్ లో నివాసం ఉంటూ అప్పుడప్పుడు రాజపేట కి వస్తుండేవారు.అయితే మధు కి చాలా కాలం గా వారి ఇంటి దగ్గర గల జిడ్డి నాని అలియాస్ వెంకటేష్ తండ్రి లేట్ నరసింహ తో పరిచయం అయ్యి ఇద్దరు కలసి తిరిగేవారు. కలిసి పెయింటింగ్ పనికి వెళ్ళేవారు. అయితే జిడ్డి నాని మరొక అమ్మాయి ఇద్దరు ప్రేమించుకుంటున్నారు. తాళ్లపల్లి మధు నాని ప్రేమిస్తున్న అమ్మాయికి ఫోన్ చేసి ఇష్టం వచ్చినట్లు గా మాట్లాడాడు అని ఆ అమ్మాయి నాని కి చెప్పగా ఎలాగైనా మధునీ అడగాలని నాని మధుకి ఫోన్ చేసి రాజాపేట లో పెయింటింగ్ పని ఉన్నదని చెప్పి మధు ను రాజాపేట కి రమ్మని చెప్పగా, మూడు రోజుల క్రితం మధు రాజాపేట కి వచ్చినాడు. అయితే గురువారం రోజున రాత్రి మధు మరియు నాని ఇద్దరు కలసి మద్యం త్రాగుతున్నపుడు నాని నా లవర్ లు ఎందుకు ఫోన్ చేశావ్ అని అడుగగా మద్యం మత్తులో ఇష్టం వచ్చినట్లు మధు మాట్లాడగా ఇద్దరు గొడవపడినారు. మధు నాని ని బాటిల్ తో కొట్టినాడు . ఈ విషయాన్ని మధు మనసులో పెట్టుకొని వీడిని ఏమైనా చేయకపోతే వాడే నన్ను ఏదోరోజు చంపుతాడు అని అనుకుని అతన్ని ఎలాగైనా చంపాలని అనుకొని తేదీ:01.05.2026 నాడు మద్యాహ్నం 1:40 గంటలకు మధు వాళ్ళ ఇంటికి నాని అక్కడికి వెళ్ళే సరికే, అక్కడ మధు తో పాటు అతని పెద్దమ్మ కొడుకు మహేష్, మరియు అతని ఫ్రెండ్ యోగేశ్వర్ కలిసి భోజనం చేస్తుండగా మధు నాని చూడగానే, ఎందుకురా మళ్ళీ నా దగ్గరికి వచ్చినవు, అంటూ అని రెచ్చగొట్టేలా మాట్లాడే సరికి, నాని కి విపరీతమైన కోపం వచ్చింది. అదే కోపంలో మధు వాళ్ళ ఇంటి ముందు మూలకు టెంకల ప్రక్కన ఒక ఇనుప పార కనిపించగా, దాన్ని అందుకుని మధు తలపై రెండు మూడు దెబ్బలు గట్టిగా కొట్టి హత్య చేసినాడు. ఇట్టి విషయం పై రాజాపేట పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ .84/2026 /సెక్షన్1031 బిఎన్ఎస్ అండ్ సెక్షన్3(2)() ఎస్సీ అండ్ ఎస్టీ (పి ఓ ఏ) ఆక్ట్1989 (హత్య నేరం మరియు ఎస్సీ ఎస్టీ/ అట్రాసిటీ ఆక్ట్) కింద కేసు నమోదు చేసి విచారణ అనతరం నిందితుని ఈరోజు అదుపు లోని కి తీసుకొని కోర్టు కు తరలించగా కోర్ట్ ముద్దాయి నాని కి రిమాండ్ వీదిచడం జరిగినది. ఈ కేసు ను పి. శ్రీనివాస్ నాయుడు ఎస్ డి పి ఓ భువనగిరి దర్యాప్తు చేయడం జరిగినది.

ఆడబిడ్డల పెళ్లి వేడుకలకు పుస్తె-మెట్టెల కానుక

- మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

తిరుమల మహేష్

వనపర్తి : మే 2, (తెలంగాణ వాణి ప్రతినిధి) :

సామాజిక సేవను బాధ్యతగా భావిస్తూ, నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే లక్ష్యంగా సాగుతున్న టి.ఎస్ డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ తిరుమల మహేష్ తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. కులమతాలకు అతీతంగా, పేదరికాన్ని మాత్రమే ప్రాతిపదికగా తీసుకుని ఆపదలో ఉన్న ప్రతి ఇంటికి అండగా నిలవడమే ధ్యేయంగా పెట్టుకున్న ఆయన, ఇప్పటివరకు అన్ని వర్గాలకు చెందిన సుమారు 27 మంది ఆడబిడ్డల వివాహ వేడుకలకు మంగళప్రదమైన పుస్తె (బంగారు తాళిబొట్టు) వెండి మెట్టెలను కానుకగా అందజేసి తన విశాల హృదయాన్ని చాటుకున్నారు. తాజాగా నాగవరం గ్రామానికి చెందిన పసుపుల ఆనంద్ - సుజాత దంపతుల కుమార్తె, నాయి బ్రాహ్మణ ఆడబిడ్డ అపూర్వ వివాహ మహోత్సవానికి కూడా ఈ మంగళప్రదమైన కానుకను అందజేసి ఆ కుటుంబానికి కొండంత భరోసానిచ్చారు. ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ ధైర్యాన్నిచ్చే మహేష్ సేవా దృక్పథం ఎందరికో ఆదర్శం.ఈ సందర్భంగా వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్ మాట్లాడుతూ తిరుమల మహేష్ గా కులమతాలకు తావు లేకుండా నిరుపేద కుటుంబాలకు ఒక ఆశీర్వాదం వంటి వారు. ఇప్పటికే 27 మంది ఆడబిడ్డల పెళ్లిళ్లకు పుస్తె, మెట్టెలు అందజేసి ఆ కుటుంబాల్లో సంతోషాన్ని నింపిన మహేష్ మహోన్నత వ్యక్తిత్వానికి హృదయ పూర్వక అభినందనలు అని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో వనపర్తి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అశ్విని చంద్రకుమార్, జిల్లా అధ్యక్షులు అశ్విని రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షులు మాందాపూర్ కృష్ణయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్వీయ జనగణన నమోదు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి (తెలంగాణ వాణి)

స్వీయ జనగణనలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మే 10వ తేది వరకు జరుగనున్న స్వీయ జనగణన కార్యక్రమంపై శనివారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు స్వీయ జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అన్ని శాఖల వారీగా లక్ష్యాలను కేటాయించాలని అధికారులను ఆదేశించారు. నమోదుకు వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర శాఖల సిబ్బంది, ప్రజలు నమోదు చేసుకోవాలని సూచించారు. స్వీయ గణన చేయడం వల్ల జనాభా గణన సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి కుటుంబం, ప్రతి వ్యక్తి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.మే 11 తరువాత ఇంటికి వచ్చే గణన అధికారికి సెల్ఫ్ ఎన్యూమ రేషన్ ఐడి చూపిస్తే అప్రూవ్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ జవహర్, ఆర్డిఓ హరికృష్ణ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా సంక్షేమ పథకాల అమలు

స్వయం సహాయక సంఘాల రుణాలతో మహిళా సాధికారత సాధ్యం

నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి భరోసా

ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం (తెలంగాణ వాణి)

పేదల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం చుంచుపల్లి మండలంలోని కమ్మ సత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు సుమారు రూ. 6.22 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు ప్రభుత్వ సాయం కొండంత అండగా నిలుస్తోందని, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 86 మందికి రూ. 86.09 లక్షల విలువైన చెక్కులను అందజేశామని తెలిపారు. స్వయం సహాయక సంఘాల రుణాలతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షిస్తూ, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 49 సంఘాలకు రూ. 5.25 కోట్ల రుణాలను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక గొప్ప భరోసా అని, నియోజకవర్గంలోని 72 మంది బాధితులకు రూ. 35 లక్షల విలువైన వైద్య సహాయం మంజూరైందని వివరించారు. ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందడమే నిజమైన అభివృద్ధి అని, అర్హులైన ఏ ఒక్కరూ నష్టపోకుండా పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా నిధులను మంజూరు చేస్తోందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి పేదవాడి కష్టంలో పాలుపంచుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్డిఓ మధు కమిషనర్ సుజాత సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, మండల అధికారులు పుల్లయ్య, సుభాషిణి, నాగరాజు, కార్పొరేటర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేయాలంటూ రైతులు ధర్నా

తల్లాడ, మే 2 (తెలంగాణ వాణి):

ధాన్యం మొక్కజొన్న కొనుగోలు చేయాలంటూ చేయాలంటూ ,తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా, తాసిల్దార్ కు వినతి పత్రం, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచి మూడు వారాలు దాటినా ధాన్యం కొనుగోలు చేయడం లేదని, గత నెల రోజులుగా రైతులు ధాన్యంఅమ్ముకోవడానికి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు, ఎన్నిసార్లు ధర్నాలు చేసిన మంత్రుల్లో, అధికారుల్లో ఎలాంటి చలనం లేదని, ఇప్పటికే రైతులు దిక్కు లేక 80% ధాన్యాన్ని దళారులకు విక్రయించుకున్నారు అన్నారు, 20% ధాన్యం కొనుగోలు చేయడానికి కూడా కొర్రీలు పెడుతూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు, ఇకనైనా అధికారులు స్పందించి వెంటనే రైతుల నుండి ధాన్యము కూడా చేయాలని వారిని ఇబ్బందులు గురి చేయొద్దని తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి కి వినతిపత్రం సమర్పించారు, ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని తాసిల్దార్ హామీ ఇచ్చారు, కార్యక్రమంలో నాయకులు కళ్యాణం కృష్ణయ్య, నల్లమోతు మోహన్రావు, అయినాల రామలింగేశ్వరరావు, సత్తెనపల్లి నరేష్, కుర్నవల్లి కలకొడుమ నూతనకల్ తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ మే 2 (తెలంగాణ వాణి టౌన్)

మెడికల్ విద్యకు సంబంధించి రేపు జరిగే నీట్ ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో(హన్మకొండ 04, వరంగల్ 02, కాజీపేట 3,జనగామ 2 వున్నాయి) రేపు మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, ధర్నాలు నిషేధం.పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

భైంసాలో ఉచిత మజ్జిగ పంపిణీ ప్రారంభం

నిర్మల్/ భైంసా (తెలంగాణ వాణి ప్రతినిధి)

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్ రావు పటేల్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల వల్ల కలిగే డీహైడ్రేషన్ సమస్యలను నివారించడంలో మజ్జిగ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజలు ఈ సేవను వినియోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాదవ్ సుభాష్, డిగ్రీ కాలేజ్ డెవలప్మెంట్ సెక్రటరీ మనోజ్ పాపిన్వార్,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలి

పాల్వంచ (తెలంగాణ వాణి)

విద్యార్థులు పట్టుదలతో చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని, పుట్టిన గడ్డకు, తల్లిదండ్రులకు పేరు తేవాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో పాత పాల్వంచకు చెందిన బూసి శ్రీను కుమార్తె బూసి రమ్యప్రియ పాత పాల్వంచ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివి 491 మార్కులతో పాఠశాల ఫస్ట్ వచ్చిన సందర్భంగా, పాత పాల్వంచ 46వ డివిజన్ పాత పాల్వంచ గడియకట్టకు చెందిన రౌతు మల్లేష్ కుమారుడు రౌతు గణేష్ సత్తుపల్లిలోని కేపిఆర్ గౌతమ్ స్కూల్ లో చదివి 526 మార్కులు సాధించారు. పాత పాల్వంచ 46వ డివిజన్ కు చెందిన కొండూరి లక్ష్మణ్ కుమారుడు కొండూరి అజయ్ పాత పాల్వంచ జడ్పీహెచ్ఎస్ స్కూల్ లో చదివి 388 మార్కులు సాధించగా, వీరికి కొత్వాల తో పాటు సతీమణి 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి లు విద్యార్థులకు శాలువా కప్పి, స్వీట్లు తినిపించి అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత చదువులు చదివేలా ప్రోత్సహించలనీ అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల సమిష్టి కృషి తోనే మెరుగైన ఫలితాలు సాధ్యం అని కొత్వాల అన్నారు.